ప్రజాశక్తి

గురువారం 24 నవంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల





పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులనే

గెలిపించుకుందాం..

- ప్రజల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించేది వాళ్లే..
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల వైపు పనిచేసే, ప్రభుత్వానికి ప్రశ్నించేందుకు ప్రజల గొంతుగా పనిచేసే పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి కోరారు. బుధవారం పొదిలి పెన్షనర్స్ బిల్డింగ్‌లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాలవెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యరంగాల్లో ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి.. అనేక కొత్త జీవోలను తీసుకొచ్చి ఆ రంగాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఏపిజిఎల్ఐ, డిఎ బకాయిలు మెడికల్ రియంబర్స్మెంట్, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాడ్యుటీ మొదలగు బకాయిలు సుమారు రూ.1800 కోట్లు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటన చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ వెంటనే ప్రకటించాలన్నారు. దశలవారీగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులను రెగ్యులర్ చేసి.. టైమ్ స్కేల్ ఇవ్వాలన్నారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా సిపిఎస్‌ను రద్దు చేసి.. పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పి.రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, పెన్షనర్స్ తాలూకా అధ్యక్షులు ఎ.బాదుల్లా, గౌరవాధ్యక్షులు నరసింహారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి.బుజ్జిబాబు, హబీబుల్లా, బిగ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అండ్ర మాల్యాద్రి

సామాజిక రుగ్మతలపై సమరశీల ఉద్యమాలు

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి

8 పేజీ

ఎమ్మెల్సీ ఓటర్ల సంఖ్య

1.09 లక్షలు



- పట్టభద్రులు 1,03,574
- ఉపాధ్యాయ ఓటర్లు 5843 మంది..
- ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల ముసాయిదా జాబితాను కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ బుధవారం రాత్రి విడుదల చేశారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఓటర్లు మొత్తం 1,09,417 మంది ఉన్నారు. వీరిలో పట్టభద్రులు 1,03,574 మంది, ఉపాధ్యాయ ఓటర్లు 5,843 మంది ఉన్నారు.

వచ్చే ఏడాది జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా బుధవారం రాత్రి విడుదలైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 56 మండలాలలో నెల రోజుల పాటు జరిగిన ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 7వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఓటర్ల దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 23 వరకు గడువునిచ్చింది. క్షేత్రస్థాయిలో బూత్‌స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఓటరు దరఖాస్తులను పరిశీలించి, అభ్యంతరాలు నమోదు చేసుకున్నారు. ముసాయిదా జాబితాలను కలెక్టర్‌కు పంపారు. బుధవారం రాత్రి ముసాయిదా జాబితా విడుదలైంది.

పట్టభద్రులు 1,03,574 మంది..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 1,03,574 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 70,193 మంది, మహిళా ఓటర్లు 33,371 మంది, ట్రాన్స్‌జెండర్స్ 10 మంది ఉన్నారు. ఒంగోలు రెవెన్యూ డివిజన్ పరిధిలో అత్యధికంగా ఓటర్లు 38,746 మంది, బాపట్లలో అత్యల్పంగా 4,142 మంది ఓటర్లు నమోదయ్యాయి. చీరాల రెవెన్యూ డివిజన్‌లో పట్టభద్ర ఓటర్లు 20,686 మంది, కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో 19,696 మంది, మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 20,306 మంది ఓటర్లు నమోదయ్యారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల వివరాలు :

రెవెన్యూ డివిజన్	పురుషులు	మహిళలు	టిజె	మొత్తం
బాపట్ల	2845	1297	0	4142
చీరాల	13,818	6865	3	20,686
కనిగిరి	14,196	5499	1	19,696
మార్కాపురం	14,751	5552	1	20,304
ఒంగోలు	24,583	14,158	5	38,746
మొత్తం	**70,193**	**33371**	**10**	**1,03,574**

ఉపాధ్యాయ ఓటర్ల వివరాలు :

రెవెన్యూ డివిజన్	పురుషులు	మహిళలు	టిజె	మొత్తం
బాపట్ల	117	66	0	183
చీరాల	596	292	0	888
కనిగిరి	753	351	0	1104
మార్కాపురం	1059	449	0	1508
ఒంగోలు	1287	873	0	2160
మొత్తం	**3812**	**2031**	**0**	**5843**

ఉపాధ్యాయ ఓటర్లు 5,843 మంది..

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయ ఓటర్లు 5,843 మంది నమోదయ్యారు. వీరిలో పురుష ఓటర్లు 3,812 మంది, మహిళా ఓటర్లు 2,031 మంది ఉన్నారు. ఒంగోలు రెవెన్యూ డివిజన్ పరిధిలో అత్యధికంగా 2,160 మంది, బాపట్ల రెవెన్యూ డివిజన్‌లో అత్యల్పంగా 183 మంది ఓటర్లు ఉన్నారు. చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో 8,88 మంది, కనిగిరి రెవెన్యూ డివిజన్‌లో 1,104, మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లో 1,508 మంది ఓటర్లు నమోదయ్యారు.

వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారి..

భూసేకరణపై అభ్యంతరాలు

- రియల్ఎస్టేట్ పెద్దలకు అనుకూలమంటున్న చిన్న రైతులు
- వెంచర్లకే ఉపయోగపడేలా అలైన్‌మెంట్‌ను మార్పు చేశారని ఆరోపణ



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల వాడరేవు నుంచి చిలకలూరిపేట మీదుగా పిడుగురాళ్ల వరకు ఉన్న జాతీయ రహదారి నెంబరు 167ఎ ను నాలుగు లైన్లుగా నిర్మించేందుకు కేంద్ర రహదారుల శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు బాపట్ల జిల్లాలో 35 కిలోమీటర్ల భూసేకరణ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. చీరాల నుంచి వాడరేవు వరకు జరగనున్న భూసేకరణ అంతా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొందరు పెద్దలకు అనుకూలంగా జరుగుతుందంటూ ఆ ప్రాంత రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే ఇక్కడ ఉన్న చీరాల-వాడరేవు రహదారికి సమాంతరంగా మరో రహదారి వల్ల చిన్న రైతులు తమ భూములు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాలు ముంపునకు గురికాకుండా ఎప్పటి నుంచో ఉన్న మురుగు కాలువ కూడా ఈ రహదారిలో కలిసిపోతుందని చెబుతున్నారు. అధికారులు విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం భూసేకరణ జరిపితే ఇక్కడి రైతులు, ప్రజలకు ఇక్కట్లు, ఇబ్బందులు తప్ప ఉపయోగం అంటూ ఏమీ ఉండదని అంటున్నారు. జాతీయ రహదారుల శాఖ వారు ప్రకటించిన రహదారి అలైన్‌మెంట్ మార్చాలని కోరుతున్నారు. నూతనంగా నిర్మించనున్న 167ఎ జాతీయ రహదారిని బాపట్ల జిల్లాలో పర్చూరు ఎగువ నుంచి ▶ 2లో

బంగారం కోసమే హత్య

- శింగరాయకొండలో మహిళ హత్య కేసులో నిందితులు అరెస్టు
- రెండు లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఐజి త్రివిక్రమ వర్మ



వివరాలు వెల్లడిస్తున్న డిఐజి త్రివిక్రమవర్మ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీలోని ఒంటరి మహిళ హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. మహిళ ఒంటిపైన ఆభరణాల కోసమే నిందితులు ఈ హత్య చేశారని గుంటూరు రేంజ్ డీఐజీ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ తెలిపారు. బుధవారం శింగరాయకొండ పోలీస్‌స్టేషన్లో ఒంటరి మహిళ హత్య కేసుకు సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి త్రివిక్రమవర్మ వివరాలు వెల్లడించారు.

శింగరాయకొండకు చెందిన పులిబండ్ల నారాయణమ్మ ఒంటిపై ఎక్కువగా నగదు ఉండటాన్ని నిందితులు గమనించారు. శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామానికి చెందిన గొల్లపూడి అశోక్, గొల్లపూడి వరలక్ష్మి, చిట్టితోటి రాజశేఖర్, గుజ్జల యలమందారెడ్డి నగర్‌కి చెందిన మహమ్మద్ జాఫర్, కందుకూరు మండలం, పాలూరుకు చెందిన పరుసు సందీప్, శింగరాయకొండకు చెందిన అడకా భూలక్ష్మి రెండు నెలల క్రితమే ఆమెకు చెందిన ఆమె నివాసం ఉండే ఇంటి పక్క పోర్షన్‌ను అద్దెకు తీసుకున్నారు. అప్పటి నుంచి ఆమె ఒంటిపై బంగారాన్ని కాజేయాలని ప్లాన్ చేశారు. ఈ నెల 17న రాత్రి సమయంలో ఎవరూ లేని సమయంలో ఆమె ఇంటిలోకి ప్రవేశించి కత్తితో బెదిరించి.. కొట్టి.. గాయపరిచి.. హత్య చేశారు. ఆమె ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఎస్పీ మల్లికాగర్గ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ క్రైమ్ ▶ 2లో

బంగారం కోసమే హత్య..!

(మొదటిపేజీ తరువాయి)

ఎస్వి శ్రీధర్‌రావు, ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఇలాంటి ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. పాత నేరస్తులకి, ఈ నేరానికి సంబంధించి.. వేలిముద్రలు కూడా మ్యాచ్ కాకపోవడంతో పోలీసులు స్థానికులపై అనుమానం వచ్చి చుట్టుపక్కల వారిని విచారణ చేయటం మొదలుపెట్టారు. ఆ విచారణలోనే నారాయణమ్మ ఇంట్లో అద్దెకు ఉంటున్న వారి మీదే అనుమానం వచ్చి విచారణ చేయగా అద్దెకుంటున్న వారే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని తేలింది. వారిని విచారించగా నేరం ఒప్పుకున్నారు. పోలీసులు వారి వద్ద ఉన్న రూ.రెండు లక్షల విలువ చేసే 10 సవర్ల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ముద్దాయిలను శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ తమ సిబ్బందితో శింగరాయకొండ గంజివారి కళ్యాణమండపం వద్ద అరెస్ట్ చేశారు. నిందితులను పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన అడిషనల్ ఎస్పీ క్రైమ్ ఎస్వి.శ్రీధర్‌రావు, ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సైలు ఫిరోజా ఫాతిమా, వెంకటేశ్వర్లు, ఎస్కే ఖాదర్ బాషా, ఏఎస్‌ఐ మహబూబ్ బాషాను డిఐజి, ఎస్పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను, నగదు బహుమతిని అందజేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్, అడిషనల్ ఎస్పీ ఎస్వి శ్రీధర్‌రావు, ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజు పాల్గొన్నారు.

భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని గ్రామాల రైతుల భూసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మల్లికార్జునకు రైతు సంఘం మండల అధ్యక్షుడు అంకేపల్లి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నారాయణ, మోహన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణపై అభ్యంతరాలు

(మొదటిపేజీ తరువాయి)

కారంచేడు, చీరాలకు.. ఉత్తరం వైపు నుంచి పాత బైపాస్, దిగమర్రు ఒంగోలు 216 జాతీయ రహదారి మీదుగా వాడరేవు వరకు విస్తరించనున్నారు. ఇందుకోసం పర్చూరు వద్ద ఒక బైపాస్ రోడ్డు, కారంచేడు వద్ద మరో బైపాస్ రోడ్డు ప్రతిపాదించారు. అక్కడి నుంచి చీరాల, ఈపురుపాలెం వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశారు. ఇక్కడ నుంచి ప్రతిపాదించిన రహదారి అంతా గందగోళంగా ఉందని వెల్లడవుతోంది. చీరాల ఈపురుపాలెం పాత బైపాస్‌కు సమాంతరంగా వస్తున్న రహదారి 216 రహదారి మీదుగా బుర్లవారిపాలెం సమాధులు, పొలాల నుంచి వాకావారిపాలెం వద్ద వాడరేవు రోడ్డులో కలుపుతున్నారు. అక్కడి నుంచి వాడరేవు రోడ్డులో ఉన్న పెట్రోల్ బంకు ఎదురు నుంచి కొత్తగా మెడికల్ కళాశాల కోసం అని నిర్మిస్తున్న భవనాలను వెనుక వైపు నుంచి వాడరేవు సముద్రం ఒడ్డున కేపాల్ అతిథిగృహం వరకు రహదారి కోసం భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పటికే ఉన్న వాడరేవు రోడ్డు విస్తరణ జరపడం కాకుండా కొత్తగా ఈ రోడ్డుకు దాదాపు సమాంతరంగా మరో రహదారి నిర్మాణం వల్ల స్థానికులకు నష్టం తప్ప ఉపయోగం ఏమీ లేదని పేర్కొంటున్నారు. జరగనున్న భూసేకరణ వల్ల ఈపురుపాలెం, బుర్లవానిపాలెం, వాకావారిపాలెం, కీర్తివారిపాలెం, పాపాయిపాలెం, కొత్తపేట గ్రామాల చిన్నా, చితకా రైతులు తమ భూములు కోల్పోతారు. వాడరేవు రోడ్డులో పెట్రోల్ బంకు వద్ద నూతనంగా వేసిన రియల్ ఎస్టేట్ వెంచర్‌కు, గతంలో వేసిన అగ్రిగోల్డ్ వారి వెంచర్‌కు, మెడికల్ కళాశాలకు చెందిన పెద్దలకు చెందిన భూములకు ఇబ్బంది లేకుండా ఉండేలా జాతీయ రహదారి అలైన్‌మెంట్‌ను మార్పు చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. చీరాల-వాడరేవు మధ్య పాపాయిపాలెం మీదుగా వచ్చి వాడరేవు సమీపంలో ఈపురుపాలెం స్ట్రయిట్ వద్ద కలిసే మురుగుకాలువ దాదాపు 500 మీటర్ల మేర నూతన రహదారిపై కలిసిపోతున్నందున ఎగువ నుంచి మురుగుకు ఇక్కడి పంట పొలాలను ముంచే ప్రమాదం ఉందని చెబుతున్నారు. దీంతో పాటు వాడరేవు, కీర్తివారిపాలెం, వాకావారిపాలెం ప్రజలు చీరాల వచ్చేందుకు మూడు చోట్ల రోడ్డును క్రాస్ చేసి రావాల్సి వస్తుందని తెలుస్తోంది. ఇలా పలు రకాలుగా రహదారి లోపభూయిష్టంగా ఉండటంతో పాటు రియల్టర్లకు అనుకూలంగా జాతీయ రహదారి నిర్మాణం జరపడంపై స్థానికులు, రైతులు అభ్యంతరాలు చెబుతున్నారు. వెలువరించిన నోటిఫికేషన్ ప్రకారం ఉన్నతాధికారులు భూముల పరిశీలన జరిపి.. చిన్న రైతులకు నష్టం లేని విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అయ్యప్పస్వామి పడిపూజలో జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి

ప్రజాశక్తి-దరిశి

స్థానిక కురిచేడ్ రోడ్డులో కోటా హనుమంతరావు అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేయగా జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అయ్యప్పస్వామి పాటలు పాడి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అచ్యుత కొండలు, మారం శివకోటిరెడ్డి, అయ్యప్పస్వాములుతోపాటు స్వాములందరు, భక్తులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి-టంగుటూరు

కొద్దిపాటి జాగ్రత్తలతోనే ద్విచక్ర వాహనాల ప్రమాదాలను నివారించవచ్చని పేస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వల్లూరు సమీపంలో గల పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ద్విచక్ర వాహనాల డ్రైవింగ్, ప్రమాదాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా బజాజ్ ఆటో లిమిటెడ్ సంస్థ శిక్షకులు కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. బైక్ డ్రైవింగ్ చేసే సమయంలో వేగాన్ని ఎలా నియంత్రించాలి.. ప్రమాదాలను ఎలా తప్పించుకోవాలనే పలు అంశాలపై మెళకువలను విద్యార్థులకు వివరించారు. అనంతరం శిక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ స్టంట్‌ను విద్యార్థులు ఆసక్తిగా గమనించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి శ్రీధర్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, స్టూడెంట్స్ డీన్ ఆర్ వీరాంజనేయులు, కళాశాల ఏఓ ఎం రమణబాబు, అధ్యాపక సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:221/2020

పావులూరి శ్రీనివాసరావు .....వాది

వర్సెస్

షేక్ నాగూర్ వలి ....ప్రతివాది

టు

షేక్ నాగూర్ వలి, తండ్రి సైదా, మిన్నేకల్లు గ్రామం, సంతమాగులూరు మండలం

పై నంబరు దావాని వాది బాకీ వసూలు నిమిత్తం దాఖలా చేసి మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో మీరు తేది 09-12-2022 న ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల లోపు స్వయముగా కానీ ప్లీడర్ ద్వారా కానీ హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేనిచో దావాని మీ పరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

మోతుకూరి సుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్ ,అద్దంకి

CHANGE OF NAME

I, **CHEMIREDDY RAJA** (Old Name), S/o. **PEDA GURAVAIAH**, R/o. D.No. 1-361, Kothapalem, Darsi Village and Mandal, Prakasam District, Andhra Pradesh. I have changed my name from **CHEMIREDDY RAJA** to **CHAMIREDDY RAJA REDDY**(New name), S/o. **PEDDA GURAVA REDDY**, Hence forth i will be known as **CHAMIREDDY RAJA REDDY** will be applicable for all purposes, Lawyer affidavit dated 14.11.2022, Tahsildar certified dated 16.11.2022. 332/2022. Circle inspector certified dated 21.11.2022. 36/2022.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

IA NO 843/2022
OS NO 31/2015

నవులురి అరుణ ..... పిటిషనర్/ప్లేంటిఫ్

వర్సెస్

గట్టినేని చిరంజీవి (డైడ్)మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

టు

1) గట్టినేని అనూష తండ్రి చిరంజీవి (లేటు) మారెళ్ళగుంటపాలెం, మద్దిపాడు మండలం

2) గట్టినేని అర్జున్ తండ్రి చిరంజీవి (లేటు) మారెళ్ళ గుంటపాలెం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు కేసులో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకొకపోవడం వలన శ్రీకోర్టువారు మీ నోటీసు నిమిత్తం ఆర్డర్ వేసిఉన్నారు కావున తేది: 07-12-2022 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని పైకోర్టు నకు హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలెను లేనియెడల కోర్టువారు మీ పరోక్షమన తీర్మానం చేయుదురు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఆళ్ళ హరిబాబు
ఆళ్ళ రవిచంద్ర
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

GWOP 15/2022

విభూది సింహాద్రి, మైనరు, Represented By his Mother విభూది లక్ష్మీదేవి ......పిటీషనర్

V/s

విభూది పుల్లయ్య ...... రెస్పాండెంట్

ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు GWOP లోని మైనరు అయిన విభూది సింహాద్రి యొక్క సంక్షేమము, చదువులు మరియు పోషణ నిమిత్తం అతని పేర ఉన్న క్రింది షెడ్యూలు ఆస్థిని అతని తల్లి అగు విభూది లక్ష్మీదేవి విక్రయించుటకు పర్మిషన్ కోరుతూ మైనరు విభూది సింహాద్రి యొక్క గార్డియన్‌గా అపాయింట్ చేయమని పై నెంబరు GWOP కోర్టులో దాఖలు చేసినందున ఇందు విషయమై ఎవరికైనను ఎలాంటి అభ్యంతరములుగానీ, ఆక్షేపణలు గానీ ఉన్న యెడల తేదీ: 08-12-2022న ఉదయం 10:30 గంటలకు పై కోర్టు ఎదుట స్వయముగా లేదా అడ్వకేట్ గారి ద్వారాగాని హాజరై తెలుపుకొనవలసినది. లేనియెడల పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

షెడ్యూలు

ప్రకాశం డి. ఒంగోలు రిడి, మార్కాపురం సబ్ డి, మార్కాపురం మున్సిపాలిటికి చెందిన వర్కర్స్ కాలనీ లోకాలిటీకి చెందిన డోర్ నెం: 1-203-F-185-A కు సమీపమున గల మార్కాపురం గ్రామ సర్వే నెంబరు 470/A2 లోని ఎ॥ 10.04 సెంట్ల పైకి, ఎ॥ 7.08 సెంట్ల పైకి, ఎ॥ 2.60 సెంట్లలో ఫ్లాట్లుగా విభజింజబడినటువంటి ఫ్లాట్ నెంబర్ 2 దాఖలా 219.55 చ.గ లేక 184.42 చ.మీకు గల ఖాళీ స్థలంనకు హద్దులు : **తూర్పు:** ఫ్లాట్ నెంబరు 9 దాఖలా స్థలం, **దక్షిణం :** ఫ్లాట్ నెంబర్ 3 (విభూది మౌలాలికి చెందినది), **పడమర :** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** 1వ నెంబరు దాఖలా స్థలం. ఈ హద్దులకు లోనైన తూర్పు, పడమర 52 అడుగులు, ఉత్తరం, దక్షిణం 38 అడుగులు లేక 219.55 చ.గ ఖాళీ స్థలం.

వాయిదా: 08-12-2022 బి.ఒ

మార్కాపురం **సయ్యద్ అలి జహీర్**
అడ్వకేట్, మార్కాపురం,
సెల్: 9490281499.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

IA NO : 692/2022
OS NO : 295/2016

బిట్వీన్

ఆప్పల సరోజిని మరియు ఒకరు .....పిటిషనర్స్

మరియు

తన్నీరు నరసింహం (డైడ్)మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

టు

ఆర్ 8

గుంజి రాములమ్మ భర్త రంగయ్య వయస్సు 58 సంవత్సరాలు హిందు గృహిణి డోర్ నెంబర్ 34-064-131 సుజాతనగర్ , 11 లైను మసీదు పక్కన ఒంగోలు, ప్రకాశం.

అర్ 12 గుంజి విజయ భర్త వెంకటేశ్వర్లు వయస్సు 53 గృహిణి హిందూ పప్పు బజారు. బస్టాండ్ దగ్గర పేర్నెమిట్ట గ్రామం సంతనూతలపాడు మండలం ప్రకాశం జిల్లా

పై నంబరుపిటిషన్‌లో కోర్టువారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టువారు మీ నోటీస్ నిమిత్తం తేదీ 30-11-2022 కి వాయిదా వేసియున్నారు ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మి ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టువారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్,ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

IA NO : 694/2022
OS NO : 295/2016

బిట్వీన్

ఆప్పల సరోజిని మరియు ఒకరు .....పిటిషనర్స్

మరియు

తన్నీరు నరసింహం (డైడ్)మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

టు

ఆర్ 8

గుంజి రాములమ్మ భర్త రంగయ్య వయస్సు 58 సంవత్సరాలు హిందు గృహిణి డోర్ నెంబర్ 34-064-131 సుజాతనగర్ , 11 లైను మసీదు పక్కన ఒంగోలు,ప్రకాశం.

అర్ 12 గుంజి విజయ భర్త వెంకటేశ్వర్లు వయస్సు 53 గృహిణి హిందూ పప్పు బజారు. బస్టాండ్ దగ్గర పేర్నెమిట్ట గ్రామం సంతనూతలపాడు మండలం ప్రకాశం జిల్లా

పై నంబరు పిటిషన్‌లో కోర్టువారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టువారు మీ నోటీస్ నిమిత్తం తేదీ 30-11-2022 కి వాయిదా వేసియున్నారు ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మి ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టువారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్,ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు

IA NO : 693/2022
OS NO : 295/2016

బిట్వీన్

ఆప్పల సరోజిని మరియు ఒకరు .....పిటిషనర్స్

మరియు

తన్నీరు నరసింహం (డైడ్)మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

టు

ఆర్ 8

గుంజి రాములమ్మ భర్త రంగయ్య వయస్సు 58 సంవత్సరాలు హిందు గృహిణి డోర్ నెంబర్ 34-064-131 సుజాతనగర్ , 11 లైను మసీదు పక్కన ఒంగోలు,ప్రకాశం.

అర్ 12 గుంజి విజయ భర్త వెంకటేశ్వర్లు వయస్సు 53 గృహిణి హిందూ పప్పు బజారు. బస్టాండ్ దగ్గర పేర్నెమిట్ట గ్రామం సంతనూతలపాడు మండలం ప్రకాశం జిల్లా

పై నంబరు పిటిషన్‌లో కోర్టువారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టువారు మీ నోటీస్ నిమిత్తం తేదీ 30-11-2022 కి వాయిదా వేసియున్నారు ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మి ఏజెంట్ ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో కోర్టువారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్,ఒంగోలు

జనరల్ నోటీస్

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, CHIRALA

S.O.P.NO : 6/2022

Between
Paleti Amarnath
Paleti Krishna Kishore
Paleti Lavanya Priyadarshini
.... Petitioners

Vs

1) Kotak Mahindra Bank Ltd
Rep.by Mg. director and CEO.
Regd office ,Mumbai
2) M/s Reliance Power LTD,
Rep. by Mg.director and CEO Mumbai
.... Respondents

ఇందుమూలముగా తెలియజేయునది పై నంబరు లో పిటిషనర్లు తండ్రి స్టాలిన్ ది : 14-05-2021 న తల్లి సుధారాణి ది : 11-05-2021 న మరణించినారు వారి మరణానంతరము తండ్రిగారి పేరున ఉన్న షేర్లకు 1 మరియు 2 రెస్పాండెంట్లు నుండి పొందుటకు గాను కావలసిన వారసత్వపు హక్కు పత్రం కొరకు పై కోర్టు నందు S.O.P.NO : 6/2022 దాఖలు చేసివున్నారు. ఎవరికైనా అభ్యంతరము ఉన్న ఎడల వారు ది 15-12-2022 ఉదయం గంటలు :10 :30 నిమిషములకు పై కోర్టు నందు హాజరు అయి వారి ఆక్షేపణలు తెలియజేసుకొనేది లేనిచో ఎవరికి ఎట్టి అభ్యంతరములు లేవని శ్రీ కోర్టు వారు తగు ఉత్తర్వులు చేయగలవారు.

// By court order //

PNLV Prasad,B.Sc.BL
PV Vijayalakshmi,M.Com. BL
Sheikh Mohammedsha,MA.BL
Advacates chirala.
Cell: 8977323484

సైబర్ కేటుగాళ్ల ఉచ్చులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

- క్రెడిట్ కార్డు నుంచి రూ.30 వేలు మాయం
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకొని క్రెడిట్ కార్డు నుంచి క్షణాల్లో నగదు పోగొట్టుకున్న వ్యక్తి ఉదంతం మార్టూరులో కలకలం రేపింది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం.. మార్టూరు నాగరాజుపల్లి సెంటర్‌లోని యూనియన్ బ్యాంకు సమీపంలో నివాసముండే రమావత్ లక్ష్మా నాయక్ బెంగళూరు లోని ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోం విధానంలో ఇంటి వద్దనే విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం తన కంప్యూటర్‌లో ఆన్ లైన్‌లో ఉచితంగా



బాధితుడు లక్ష్మానాయక్

పాటలు అందించే గానా యాప్ లో పాటలు వింటూ అందులోఉన్న ఓలింక్ ని క్లిక్ చేశాడు. వెంటనే లక్ష్మా నాయక్ యాక్సిస్ బ్యాంకు అకౌంట్ నుంచి రూ. 299 కట్ అయినట్లుగా మెసేజ్ వచ్చింది. కంగారుపడిన నాయక్ వెంటనే యాక్సిస్ బ్యాంకు కస్టమర్ కేర్ నంబర్‌ను ఆన్‌లైన్ లో వెదికి అందులో ఉన్నసెల్ నంబర్‌కు కాల్ చేశాడు. అవతల నుంచి హిందీలో మాట్లాడిన వ్యక్తి లక్ష్మా నాయక్ బ్యాంకు ఖాతా వివరాలు అన్ని అడగటంతో నాయక్ అమాయకంగా అన్ని వివరాలు యాక్సిస్ బ్యాంకు ప్రతినిధి అని భావించి తెలిపాడు. అవతల మాట్లాడుతున్న వ్యక్తి నాయక్ క్రెడిట్ కార్డును ఫోటో తీసి కంప్యూటర్ లో సేవ్ చేయమన్నాడు. అనంతరం ఎనీ డెస్క్ యాప్ ద్వారా లక్ష్మా నాయక్ కంప్యూటర్‌ను అదుపులోకి తీసుకున్న నిందితుడు అందులో ఉన్న క్రెడిట్ కార్డు సివివి నంబర్ ఎంటర్ చేసి ఓటీపీ వచ్చింది చెప్పమని కోరాడు. దీంతో నాయక్ తన సెల్ ఫోన్‌కి వచ్చిన ఓటీపీ నంబర్ చెప్పాడు. నిమిషాల వ్యవధిలో యాక్సిస్ బ్యాంకు కార్డు ద్వారా తీసుకున్న లోన్ మొత్తం రూ. 30,058 నగదు వేరే ఖాతాలోకి మళ్లించినట్లు మెసేజ్ రావడంతో బిత్తరపోయిన లక్ష్మనాయక్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

చోరీలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు

రూ.2.5 లక్షల బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్ స్వాధీనం

ప్రజాశక్తి-పంగులూరు

ఇంటి తాళాలు పగుల కొట్టి చోరీలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని బుధవారం అరెస్టు చేసి, అతని వద్ద రూ.2.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. పంగులూరు గ్రామానికి చెందిన కీర్తిపాటి చెన్నకేశవులు అనే వ్యక్తి మండల పరిధిలోని అరికట్లవారిపాలెం, పంగులూరు గ్రామాల్లోని పలు గృహాల్లో చోరీకి పాల్పడ్డాడు. నిందితుడు రూ.2.56 లక్షల విలువైన 60 గ్రాముల బంగారు ఆభరణాలు, ఓ సెల్ ఫోన్‌ను చోరీ చేశాడు. చెన్నకేశవులు ఇళ్లల్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగుల కొట్టి లోని



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ తిరుపతిరావు

ప్రవేశించి బీరువాలను పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో ఎస్‌పి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్‌పి శ్రీకాంత్ పర్యవేక్షణలో అద్దంకి రూరల్ సిఐ రోశయ్య, రేణింగ వరం ఎస్ఐ తిరుపతిరావు, పోలీసు సిబ్బంది పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో రేణింగవరం జంక్షన్ వద్ద అనుమానంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడు చెన్నకేశవులుగా గుర్తించి అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 60 గ్రాముల బంగారు ఆభరణాలు, సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. గృహాల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకొనేందుకు కృషి చేసిన అద్దంకి రూరల్ సిఐ రోశయ్య, రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుళ్ల రతన్ రాజు, వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్‌ను ఎస్‌పి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఇమ్మడి చెరువు విద్యార్థులు

ప్రజాశక్తి-వెలిగండ్ల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో కందుకూరులోని టిఆర్ఆర్ గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయిలో అండర్-19 త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని ఇమ్మడిచెరువుకు చెందిన విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.గురుప్రసాద్ బుధవారం తెలిపారు. బాలుర విభాగంలో పి.చందు, జి.వికాష్, టి.సంజయ్‌బాబు, టి.టైటన్, బాలికల విభాగంలో ఎం.హరిణీ, పి.అల్లూరమ్మ, జి.లక్ష్మీనరసమ్మ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలో ప్రకాశం జిల్లా తరుపున వీరు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు జి.గురుప్రసాద్, పిఇటి కె.అప్పారావు, ఉపాధ్యాయులు ఎంవిఎస్-ఎస్‌హెచ్. ప్రసాద్, టి.కృపావరం, జివి.ప్రసాద్, పి.ఉమాపతి, కె.మేరి, సుజాత, వి.లక్ష్మీరెడ్డి, ఎ.భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

వైఎస్ జగనన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కామేపల్లివారిపాలెం ఎస్‌సిలకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వారా వీర్రాజు ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇస్తర్ల శంకర్, బహుజన్, ఎలమంద, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన మార్కాపురం మండలం, తిప్పాయపాలెం సమీపంలో జరిగింది. షేక్ సద్దాం, షేక్ కరిముల్లా ద్విచక్రవాహనంపై మార్కాపురం నుంచి బేస్తవారిపేటకు వెళుతున్నారు. గణపవరం రెసిడెన్షియల్ స్కూల్‌లో టీచర్‌గా పని పనిచేస్తున్న గంటా మోహన్‌రెడ్డి కారులో వ్యక్తిగత పని నిమిత్తం నంద్యాలకు వెళ్లి తిరిగి.. మార్కాపురం వస్తున్నాడు. తిప్పాయపాలెం వచ్చేసరికి ఎదురుగా వస్తున్న సద్దాం, కరిముల్లా ప్రయా ణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న సద్దాం, కరిముల్లా అక్కడికక్కడే మృతిచెందాడు. మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్





రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకులు

భీమానాయక్, గ్రామీణ ఎస్ఐ ఆర్.సుమన్ సంఘటనాస్థలికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీశారు. కారుతో ఢీకొన్న గంటా మోహన్‌రెడ్డి తన గుండెల్లో నొప్పి వస్తుందని కందుల ఓబుల్‌రెడ్డి హాస్పిటల్‌లో చేరారు. ఘటనా స్థలాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పరిశీలించారు.

ప్రజానాట్యమండలి గాయకుడు సుదర్శన్ మృతి

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన సిపిఎం సభ్యులు, ప్రజానాట్యమండలి గాయకుడు సుదర్శన్ అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఎం నాయకులు, ప్రజానాట్యమండల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు బుధవారం సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సుదర్శన్ జీవితాంతం ఎర్రజెండాని అంటిపెట్టుకొని ఉన్నారని తెలిపారు. ఆయన గొంతు నుంచి జాలువారే గేయాలు ప్రజల్ని ఉత్తేజపరిచాయని పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు దశరథ మాట్లాడుతూ కొన్ని పాటలు కొందరికి పేటెంట్‌గా ఉంటాయని తెలిపారు. ఆ పాటలు ఎవరు పాడిన వారే గుర్తుకొస్తారని, సుదర్శన్ కూడా అందులో ఒకరని తెలిపారు. సుదర్శన్‌కు నివాళులర్పించిన



నివాళులర్పిస్తున్న జివి.కొండారెడ్డి, తదితరులు

వారిలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి జి.బాలకష్ణ, అధ్యక్షుడు సురేష్, ప్రజానాట్య మండలి గాయకుడు ఉబ్బా కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి,కష్ణ, సుజాత, జ్యోతి, సునంద తదితరులు ఉన్నారు.



ప్రమాదంలో గాయపడిన రసూల్ బాషా

బైకును ఢీకొన్న ఆర్‌టిసి బస్సు వ్యక్తికి గాయాలు

శింగరాయకొండ : బైకును ఆర్‌టిసి బస్సుఢీకొన్న ఘటనలో ఓవ్యక్తి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన శింగరాయకొండ లోని కూరగాయల మార్కెట్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన ఎస్.కె రసూల్ బాషా తమ బంధువులు వివాహం సందర్భంగా సామానులు కొనుగోలు చేసేందుకు బైకుపై శింగరాయకొండ వచ్చారు. కూరగాయల మార్కెట్ వైపు వెళ్తున్నాడు. అదేసమయంలో కందుకూరు నుంచి ఒంగోలు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు ఢీకొట్టింది. దీంతో రసూల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు వైద్యశాలకు తరలించారు. రసూల్ బాషా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఫిరోజా ఫాతిమా తెలిపారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - చీరాల

రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చీరాల రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం చేసుకుంది. జిఆర్‌పి పోలీసుల విరాల ప్రకారం... చీరాల శాంతినగర్‌కు చెందిన పెద గోవిందు (54) స్థానిక ఐటిసి కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆయన చీరాల రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి మతిచెందాడు. ప్రమాదవశాత్తూ జారిపడి మృతిచెందాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనే కోణంలో జిఆర్‌పి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. జిఆర్‌పి ఎస్ఐ కొండయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ఎఒకు రైతు సంఘం వినతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రైతులు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయ్యాలని కోరుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎఒమీరయ్యకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ రైతులకు ముందుగానే గోనె సంచులు ఏర్పాటు చేయాలన్నారు. రైతుల కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కె.రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు ఎం.సత్యనారాయణ ,సిఐటియు మండల కార్యదర్శి జి.సుధాకర్ పాల్గొన్నారు.

డాక్టర్ శివచెన్నయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- పంగులూరు

పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో వైద్యాధికారిగా డాక్టర్ శివ చెన్నయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శివ చెన్నయ్య వెంగ ముక్కలపాలెం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.



డాక్టర్ శివ చెన్నయ్య

గతంలో ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శివ చెన్నయ్య విధుల్లో చేరారు. ఈ సందర్భంగా శివ చెన్నయ్య మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. ఇక్కడ డాక్టర్ మల్లికార్జున రావు మొదటి డాక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు.

సమయం లేదు.. గృహాలు నిర్మించండి..

- ముంచుకొస్తున్న జగనన్న కాలనీల ప్రారంభోత్సవ గడువు
- జిల్లాకు 32,499 గృహాలు మంజూరు
- ఈపాటికే పూర్తైనవి 4,441
- నేటికీ పునాది దశలో ఉన్నవి 17,134



బాపట్లలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ



జగనన్న కాలనీని సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్ (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల ప్రారంభోత్సవ గడువును డిసెంబరు 21గా నిర్ణయించింది. దీంతో అధికారులు, లబ్ధిదారులపై ఒత్తిడి పెంచారు. వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మహిళా సమాఖ్యలకు గృహ నిర్మాణాల భాధ్యతలు అప్పజెప్పారు. జిల్లా స్థాయి అధికారులు ప్రతి వారం సమీక్షలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ జగనన్న లేఅవుట్లలో విస్తృతంగా పర్యటిస్తూ అధికారులు పలు సూచనలు చేస్తున్నారు. అర్ధాంతరంగా నిలిచిన గహాల వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. గహ నిర్మాణాలు ప్రారంభించడక పోవడంపై అధికారులు, సచివాలయాల సిబ్బందిని నిలదీస్తున్నారు. గహనిర్మాణాలకు అవసరమైన నిధులు, సామగ్రి, రుణ సదుపాయం కల్పిస్తున్నప్పటికీ లబ్ధిదారులు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

32,499 గృహాలు మంజూరు

జిల్లాకు మొత్తం 30,442 పక్కాగృహాలు మంజూరయ్యాయి. అందులో నేటికీ 394 గృహాల నిర్మాణం ప్రారంభం లేదు. పునాది దశలో 17,134 గృహాలు, పునాదులు వేసినవి 5,366, గోడల వరకూ నిర్మించిన గృహాలు 1,272, శ్లాబు వేసినవి 2,023, పూర్తి అయిన గృహాలు 4,441 ఉన్నాయి.

జగనన్న కాలనీల ద్వారా మంజూరు చేసిన స్థలాలు ఎక్కువగా వ్యవసాయ భూములు, లోతట్టు ప్రాంతంలో ఉన్నాయి. లబ్ధిదారులకు స్థలాలు కేటాయించి, గృహాలు మంజూరు చేశారు. అంతర్గత రహదారుల నిర్మాణం జరగలేదు. విద్యుత్, గృహాల కట్టుబడి కోసం నీటి వసతి సకాలంలో సమకూర లేదు.లబ్ధిదారులు ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతాలకు దూరంగా స్థలాలు కేటాయించారు. దీంతో గృహ నిర్మాణాలకు కావాల్సిన మెటీరియల్‌ను అక్కడికి తీసుకెళ్ళడం ఖర్చుతో కూడిన పని అయింది. స్థలం లోతట్టు ప్రదేశంలో ఉన్నందున పునాదులకు ఖర్చు ఎక్కువగా అయ్యింది. గడచిన ఏడాది కాలంగా సిమెంట్, ఇటుకల ధరలు పెరిగి పోయాయి.¬ సెంట్రింగ్ సామగ్రి అద్దెలు పెరిగాయి. లబ్ధిదారులు రోజు వారీగా పనులకు వెళ్లి జీవనం సాగించేవారు. వారు ఇల్లు నిర్మించు కోవాలంటే పనికి వెళ్ళడం కుదరదు. పనికి వెళ్ళక పోతే కుటుంబం గడవదు. దీంతో ఎక్కువ మంది లబ్ధిదారులు గ్రూపు ఏర్పడి గృహ నిర్మాణాలను కాంట్రాక్టర్లకు ఇచ్చారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం తదితర కారణాలతో గృహ నిర్మాణాల్లో ప్రతిష్టంభన ఏర్పడుతుంది. పెరిగిన ధరల రీత్యా గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ఇస్తున్న మొత్తాన్ని పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

జిల్లాలో నియోకవర్గాల వారీగా మంజూరు అయిన గృహాలు

నియోజకవర్గం	మంజూరైన గృహాలు	పునాదిదశలో ఉన్నవి	పూరైనవి
వేమూరు	11,819	9,040	1,131
రేపల్లె	2,909	1,883	426
బాపట్ల	3,464	1,024	499
పర్చూరు	3,761	1,850	699
అద్దంకి	5,159	2,674	777
చీరాల	3,333	663	734

జగనన్న కాలనీల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

ప్రసాద్ , గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, బాపట్ల



జగనన్న కాలనీలలో తాగునీరు, విద్యుత్ లాంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. పక్కా గహాలు నిర్మించుకోలేక ఇబ్బందులు పడుతున్న లబ్ధి దారుల చేయూతనిస్తున్నాం. ఇటుకలు తక్కువ ధరకు లభించేలా పర్యవేక్షణ చేపట్టాం. గహ నిర్మాణాలకు సెంట్రింగ్ కొరత ఉన్నందున కొత్తగా సెంట్రింగ్ యూనిట్ల మంజూరుకు కలెక్టర్ చర్యలు చేపట్టారు. రాష్ట్రప్రభుత్వం ఒక్కొక్క ఇంటి నిర్మాణం కోసం 20 టన్నుల ఇసుక,సిమెంట్ 100 బస్తాలు,స్టీల్ 450 కిలోల చొప్పున దశల వారీగా అందజేస్తుంది. లబ్ధిదారులు కోరితే రెడీమెడ్‌గా తయారు చేసిన దర్వాజాలు, కిటికీలు ఇస్తున్నారు. ఇలా మొత్తం రూ 1.80 లక్షలు ప్రభుత్వం ఇస్తుంది.పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళా గృహ లబ్దిదారులకు అదనంగా రూ.35 వేల రుణంగా ఇస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పనిదినాలు కల్పిస్తున్నారు.



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న సర్పంచి శ్యామలా నాగి రెడ్డి

రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

మండల పరిధిలోని కోమలి గ్రామంలో ఈ క్రాప్ నమోదు చేయించ ుకున్న రైతులకు సర్పంచి శ్యామలా నాగిరెడ్డి చేతులు మీదుగా ధ్రువీకరణ పత్రాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పంట నమోదు చేసుకోవటం వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవాలంటే ఈ క్రాప్ తప్పనిసరి అని తెలిపారు. ప్రకతి వైపరీత్యాలు సంభవిం చినప్పుడు నష్టపరిహారం అందలంటే ఈ క్రాప్ నమోదు చేసుకొని ఉండాల న్నారు. అనంతరం భవనం వారిపాలెంలో వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎడిఎ లక్ష్మి, ఎఒ సత్యానంద్, ఎఇఒలు సుదర్శన్, పావని, గ్రామ వ్యవసాయ సహా యకులు షాలెం, జాన్, ప్రసాద్, బ్రహ్మయ్య, దుర్గ, నాగేశ్వరి, దీప్తి, స్వాతి పాల్గొన్నారు.



రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ జయచంద్రరావు

34 మందికి వైద్యపరీక్షలు

అద్దంకి : ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సింగరకొండపాలెంలో మోదేపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఎన్. జయచంద్రరావు ఆధ్వర్యంలో 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. హెచ్ఐవి, బిసి, షుగర్, మలేరియా తదితర వైద్యపరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు పోషకాహారాలపై అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నీలం రామకోటేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకుడు డి. సంపత్ కుమారి, ఆరోగ్య కార్యకర్తలు నాగమోహనరావు, ఏసమ్మ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



రైతులను సత్కరిస్తున్న దృశ్యం

రైతు సంవృద్ధి సదస్సు

కొల్లూరు : మొక్కజొన్న పంటపై హైటెక్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భముగా హైటెక్ కంపెనీ ఎఎస్ఎం హేమంత్ కృష్ణ మాట్లాడుతూ మొక్కజొన్న సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అధిక దిగుబడి రావాలంటే సరైన విత్తనాన్ని ఎంచుకోవాలన్నారు. విత్తు నాటే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం గతేడాది అధిక దిగుబడులు సాధించిన రైతులకు మెమోంటోలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో హైటెక్ కంపెనీ టీమ్ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.



భవనాలను పరిశీలిస్తున్న మోపిదేవి వెంకటరమణారావు

మహిళా మార్ట్‌తో ప్రయోజనం

రాజ్యసభ్యులు మోపిదేవి వెంకట రమణారావు

ప్రజాశక్తి - నిజాంపట్నం

మహిళా మార్ట్ ఏర్పాటు కోసం బస్టాండ్ సెంటర్‌లోని మార్కెట్ యార్డు భవనాలను రాజ్యసభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మహిళా మార్ట్‌ను ప్రారంభించున్నట్లు తెలిపారు. మార్ట్‌లో స్వయం సహాయక సభ్యులు (ఎస్‌హెచ్‌జి)¬ ఎట్టుబడి దారులుగా ఉంటారని తెలిపారు. ఇందులో అన్ని కిరాణా సామగ్రి , ఆహార పదార్థాలు, హస్త కళలు, పాల ఉత్పత్తులు, నిత్యావసర వస్తువులు, సూపర్ మార్కెట్ కంటే తక్కువ ధరకు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. ఈ మార్ట్ ప్రజలకు ఎంతగానో ఉపయోగకర మని తెలిపారు. ఈ పాటికే పలు చోట్ల మహిళా మార్ట్‌లు విజయవంతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు, మండల ప్రత్యేక అధికారి మరియు మత్స్యశాఖ జేడీ సురేష్, తహశీల్దారు శిరీషా, ఎంపిడిఒ నాగలక్ష్మి, డిపిఎం బ్యాంకింగ్ చారి, డిపిఎం చేయూత ప్రమీల, ఏరియా కోఆర్డినేటర్ రమాదేవి, ఎంపిపి మోపిదేవి విజయనిర్మల హరనాథ్ బాబు, జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, ఎపిఎం కృపారావు, బోట్ యూనియన్ ప్రెసిడెంట్ కన్నా శ్రీనివాసరావు,ఎంపిటిసి నాజర్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ మార్కండేయులు, గ్రామ పెద్దలు కెవిఆర్, మోపిదేవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు : డిఎఫ్ఒ

ప్రజాశక్తి - మార్టూరు రురల్

అటవీ భూములను ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల జిల్లా ఫారెస్ట్ అధికారి ఎల్. భీమయ్య తెలిపారు. అటవీ భూముల్లో గ్రావెల్ తవ్వకాలు చేపట్టం, చెట్లు నరికి వేయడం చట్టరీత్యా నేరమన్నారు. మండల పరిధిలోని నాగరాజుపల్లి, ఇసుకదర్శి, బొల్లాపల్లి పరిసర గ్రామాల పరిధిలో అటవీ భూములను పరిశీలించారు. నాగరాజుపల్లి గ్రామంలోని అటవీ భూములు అన్యాక్రాంతమైనట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆక్రమణదారులకు త్వరలో నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

రెగ్యులర్ పశువైద్యులను నియమించాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు



మాట్లాడుతున్న తలపనేని రామారావు

ప్రజాశక్తి- పంగులూరు

పంగులూరు, చందలూరు గ్రామాలోని ప్రభుత్వ పశువైద్యశాలలకు రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. స్థానిక రైతు సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామారావు మాట్లాడారు. పంగులూరు, చందలూరు, ప్రభుత్వ పశు వైద్యశాలల్లో రెగ్యూలర్ వైద్యులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. పశువులు కూడా సరైన వైద్యం అందడం లేదన్నారు. ఈ రెండు వైద్యశాలల పరిధిలో సుమారు 6,000 పశువులు, 20 వేల గొర్రెలు, మేకలు ఉన్నట్లు తెలిపారు. రెగ్యులర్ డాక్టర్ లేక ప్రతిరోజు హాస్పిటల్‌కు తీసుకొచ్చే పశువులకు సరైన వైద్యం అందటం లేదన్నారు. ఇన్‌ఛార్జి డాక్టర్లు వారానికి రెండుసార్లు మాత్రమే వస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం దెబ్బతిన్న తర్వాత రైతులు పాడి వైపు మొగ్గు చూపారని తెలిపారు. ఇప్పుడు పశువులకు వైద్యం సరిగా అందక పోవడం వల్ల రైతుల ఆందోళన చెందుతున్నారని తెలిపారు.వైద్యశాలలో అవసరమైన మేర సిబ్బంది లేరని తెలిపారు. రెగ్యులర్ డాక్టర్లను నియమించడంతోపాటు, హాస్పిటల్స్ అవసమైనర సిబ్బందిని నియమించాలన్నారు. అవసరమైన మందులను అందు బాటులో ఉంచి, పశువులను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాయిని వినోద్ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 24 నవంబర్ 2022



సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జడ్‌పి చైర్‌పర్సన్, ఎమ్మెల్యే,ఎంపి

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లివెంకాయమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మంచికల పాడులో జరిగిన గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు, బాపట్ల ఎంపి నందిగం సురేష్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంచికల పాడులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో మండల పరిషత్ నిధులు రు.6లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, మండల వైసిపి కన్వీనర్ పమిడివెంకటేశ్వర్లు,వైస్ ఎంపిపి జ్యేష్ట శ్రీనివాసరావు, ఎంపిడిఓ వండర్‌మెన్,తహసిల్దార్ పిన్నిక మధు సూధనరావు, పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న అధికారులు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

జిల్లాకలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను సైతం అధికారులు బేఖాతరు చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి కంకణాల ఆంజేయులు అన్నారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇంటిస్థలం లేని పేదల కోసం 2018లో సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని, వాటి ఫలితంగా సర్వేనెం. 57/2లో 46 మంది పేదలకు రెండు సెంట్ల చొప్పున భూమిని సాధించడంజరిగిందని ఆయన అన్నారు. ఈ ఉద్యమంలో అప్పటి ప్రభుత్వం ఉద్యమకారులపైన, పేదలపైన అనేక నిర్బంధాలను విధించిందని తెలిపారు. ఇంటి నిర్మాణంకోసం పట్టాలు హౌసింగ్ బోర్డుకు పంపాలని ఒరిజినల్ డాక్యుమెంట్లను తీసుకుని,జెరాక్స్ లబ్ధిదారులు ఇచ్చి అధికారులు పొజిషన్ చూపించకుండా మోసం చేశారన్నారు. ఈ విషయమై కనిగిరిలో స్పందన కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, తక్షణమే పొజిషన్‌ను చూపించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈవిషయమై నాటి తహశీల్దార్, ఆర్‌డిఒలకు సంప్రదించామని తెలిపారు. తహశీల్దార్ బదిలీ అవ్వడంతో, ఆర్‌డిఒను కలిసినా ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలకే దిక్కులేనప్పుడు సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే ఇళ్ల స్థలాలపై మరో పోరాటానికి వెనుకాడబోమని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

మాజీ వార్డు మెంబర్‌కు చేయూత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆపరేషన్ అవసరమైన వార్డుసభ్యుడికి ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ సాయమందించారు. యర్రగొండపాలెం మాజీ వార్డు మెంబర్ గోరంట్ల మస్తాన్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. అత్యవసరంగా అతనికి ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. నరసరావుపేటలో ఆపరేషన్ చేయించుకున్నాడు. మస్తాన్ ఆరోగ్య పరిస్థితి గమనించిన యర్రగొండపాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ ఔదార్యం చాటారు. మానవత్వంతో మస్తాన్‌ను ఆదుకున్నారు. బుధవారం మస్తాన్ కుమార్తె సాయి శ్వేతకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మెరుగైన వైద్యసేవల కోసం చికిత్స అందజేస్తున్న వైద్యలతో మాట్లాడారు.

శిక్షణతో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముందస్తు శిక్షణ ద్వారా ఉద్యోగావకాశాలు లభిస్తాయని యర్రగొండపాలెం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీధర్ నాయుడు అన్నారు. బుధవారం మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ యువతీ యువకులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యంగా సాధన చేస్తే విజయం వారి సొంతం అవుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు సాధించాలనే లక్ష్యంతో ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు సంస్థలలో పని చేసేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. ఈ శిక్షణను ఉపయోగించుకొని ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామకోటయ్య, తిరుపతయ్య, వర్లరాజు, ఆచారి, పుష్పరాజు పాల్గొన్నారు.

పిల్లలకు హార్లిక్స్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి గ్రామంలో సుమారు 100 మంది గిరిజన పిల్లలకు ఇస్కాన్ ఇండియా ట్రైబల్ కేర్ ట్రస్ట్ ద్వారా హిందూస్తాన్ యూనివర్సల్ లిమిటెడ్ కంపెనీ వారి సహాయంతో హార్లిక్స్ కేజీ ప్యాకెట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ సంస్థ కరోనా సమయంలో చెంచు గిరిజనులను ఎంతగానో ఆదుకుందన్నారు. భవిష్యత్తులో కూడా గిరిజనులను అన్ని రంగాల్లో ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ఇండియా ట్రైబల్ కేర్ ట్రస్ట్ సభ్యులు ఆమల నిమయి దాస్ స్వామి, గంజివారిపల్లి రేషన్ డీలర్ గంధం దావీదు, కుడుముల బయన్న, వార్డ్ మెంబర్ దేవయ్య పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దరిశి

ఈనెల 26 నుండి మూడు రోజులపాటు జరిగే బిల్డింగ్ వర్క్స యూనియన్ 7వ జాతీయ మసభలను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు రమేష్‌బాబు, కె. చిన్న ఆంజనేయులు కోరారు. రాజమండ్రిలో జరిగే జాతీయ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, శ్రీను, కాశిరెడ్డి, హనుమంతరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రైవేటు పరం చేయడం ఆపాలి

ప్రజాశక్తి-దరిశి

క్రీడా మైదానాలను ప్రైవేట్‌పరం చేయడం ప్రభుత్వం ఆపాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కెవి పిచ్చయ్య అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రావణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా మైదానాలను, ఇండోర్ స్టేడియాలను, క్రీడా వికాస కేంద్రాలను ప్రభుత్వం ప్రయివేటీకరణను ఆపి లీజు ఇచ్చే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఆర్ జెర్సీపాల్, మండల కార్యదర్శి కోటిరెడ్డి, రంగారావు పాల్గొన్నారు.

విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

ఎన్ఆర్ఇజిఎస్ ఎపిడి కాత్యాయనీ దేవి

ప్రజాశక్తి-టంగుటూరు



సమీక్షలో మాట్లాడుతున్న ఎపిడి కాత్యాయనీ దేవి

విధుల పట్ల నిర్లక్ష్యం వహించే క్షేత్రస్థాయి సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఉపాధి హామీ పథకం ఒంగోలు ఎపిడి జి కాత్యాయనీ దేవి హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయంలో టంగుటూరు, సింగరాయకొండ, కొండపి, జరుగుమల్లి మండలాల క్షేత్రస్థాయి సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలు పూర్తి కాని వారిని గ్రామాల వారీగా సమీక్షించారు. గతంలో పెండింగ్ ఉన్న పనులను వెంటనే ప్రారంభించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నాలుగు మండలాల పరిధిలోని అన్ని గ్రామాల సిబ్బందికి జగనన్న ఇళ్ల కాలనీలో 90 రోజులు దాటినా ఇళ్ల నిర్మాణాల ప్రారంభించని వారిని గుర్తించాలని చెప్పారు. ఇళ్లు స్టేజీల ప్రకారం నిర్మించుకున్న లబ్ధిదారులకు కచ్చితంగా మస్టర్లు వేయాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గ్రామసభలు పూర్తిచేసి గుర్తించిన పనులకు లేబర్ బడ్జెట్ ప్రకారం ప్రణాళికలు తయారుచేయాలని, ఆ పనులను వెంటనే పరిపాలన ఆమోదానికి పంపాలని చెప్పారు.ఆయా గ్రామాలలోని ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన లక్ష్యాలకనుగుణంగా అర్హులైన కూలీలందరికీ ఖచ్చితంగా పనులు కల్పించి లక్ష్యాలను సాధించాలని ఏపీడీ కాత్యాయని దేవి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏపీఓలు ఎం సుభాషిణి, సుధాకర్, నాగరాజు మహాలక్ష్మి ఈసీలు శ్రీనివాసరావు, దివికుమార్, నరసింహారావు, ఆయా మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

వైసిపి వైఫల్యాలను వివరించేందుకే

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రజాశక్తి-పెద్దారవీడు

టిడిపి యర్రగొండపాలెం, మార్కాపురం మరియు గిద్దలూరు నియోజకవర్గాల యూనిట్ మరియు క్లస్టర్ ఇన్‌చార్జిలు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించే ' ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం యొక్క శిక్షణ తరగతులు మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలోని ఇందిర ప్రియదర్శిని డిఇడి కాలేజీలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబులు మాట్లాడుతూ మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు టిడిపి బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్, యూనిట్ ఇన్‌ఛార్జి క్లస్టర్ ఇన్‌చార్జిల రూపంలో నాలుగించల వ్యవస్థ ప్రవేశపెట్టారని, వీరిలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు రావటం ఖాయమన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వీరందరూ ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధన విషయంలో అందరి సహకారంతో తిరిగి ఉద్యమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రవీంద్ర, మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కందుల రామిరెడ్డి, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, వివిధ నియోజకవర్గాల మండల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



మద్దాళిమాధవరావును సత్కరిస్తున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లివెంకాయమ్మ

మద్దాళి సేవలు అభినందనీయం : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

అభయకళారాధన సంస్థ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు సేవలు అభినందనీయమని జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. మద్దాళి మాధవరావుకు ఇటీవల డాక్టరేట్ ప్రదానంతో పాటు వివిధ సేవా సంస్థలు పలు పురస్కారాలు ప్రదానం చేశాయి.ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మాధవరావుకు సన్మానసభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జడ్‌పిచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 20 ఏళ్లుగా పలు రంగాలలో సేవలందిస్తున్న మాధవరావు సేవలు కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకంబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపిపి యద్దనపూడిశ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, వైసిపి మండల కన్వీనర్ పమిడివెంకటేశ్వర్లు, ఎంఈఓ టిరవి, ప్రధానోపాధ్యాయుడు దాసరి సుబ్బారావు, ఉపాధ్యాయులు నల్లూరివెంకటేశ్వరరావు, చల్లాశ్రీనివాస్, జ్యోతి, వరలక్ష్మి, కామేశ్వరి, వెంకటరత్నం పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

నృత్యంలో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ఫోక్ డ్యాన్స్‌లో ప్రతిభను కనబరిచారు. ఈ నెల 21వ తేదీన కాకినాడలోని జెఎన్‌టియులో జరిగిన పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థినులు జె.రిజ్వాన, షేక్ అస్మత్, ఎం.ఐశ్వర్య, వి.నందహారికసాయి, జి.జోష్ణవి, జి.ధనలక్ష్మి, పి.లక్ష్మి తిరుపతమ్మ, వి.జైత్రాంజనిలు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలతో పాటు శిక్షణ ఇచ్చిన ఖాశింను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తో పాటు పలువురు అభినందించారు. ఈ పోటీలకు వెళ్లేందుకు ఇగ్నైట్‌మైండ్ ఆధ్వర్యంలో బస్సును ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమాజాభివృద్ధే సైన్స్ లక్ష్యం

ప్రజాశక్తి-పెద్దారవీడు

సమాజాభివద్ధికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని సుంకేసుల సర్పంచి, మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు వారి సొంత తెలివితేటలతో సైన్స్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి వాటి గురించి సర్పంచి, పిఎంసి చైర్మన్, ఉపాధ్యాయులకు, విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆహ్లాదకరమైన అనుభూతిని కల్పించడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహద పడతాయన్నారు. సైన్స్‌కు సంబంధించి ప్రతి ఒక్కటి శ్రద్ధగా నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పలు రకాల ప్రాజెక్టులను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు వెంకటేశ్వర్లు, జనరల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, పిఎంసి చైర్మన్ దుగ్గి చిన్ననారాపురెడ్డి, వార్డ్‌నెంబర్ మండ్ల పెద్దగాలీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ : శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు డి భారతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైజ్ఞానిక ప్రదర్శన పాఠశాల సైన్సు పరికరాలను చేసుకుని వచ్చి వాటిని వివరించడం జరిగింది. విద్యార్థినీలలోని సజనాత్మకమైన అంశాలను వెలికి తీసేందుకే ఇలాంటి ప్రదర్శన నిర్వహిస్తు న్నామన్నారు. విద్యార్థులు



సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దృశ్యం

తయారుచేసిన ప్రతి ప్రాజెక్టు గురించి తోటి విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా జీవశాస్త్ర ఉపాధ్యాయుని గౌరీ సుభేత కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని పెద్దదోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ షేక్ షావలి తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని కమలా స్కూల్ నందు 'నిత్య జీవితంలో సైన్స్' అనే అంశంపై అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా షావలి మాట్లాడుతూ సైన్స్ అంశాలను పరిగణలోకి తీసుకొని, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. జన విజ్ఞాన వేదిక డివిజన్ కార్యదర్శి ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ అంశాలను పాటిస్తూ, మూఢ నమ్మకాలను పారద్రోలాలన్నారు. అనంతరం చెకుముకి సైన్స్ సంబరాల పరీక్షలో విజేతలుగా నిలిచిన కమలా స్కూల్ టీం విద్యార్థులు జి.ప్రజ్వల, వి.స్రవంతి, ఆర్.అభిలాష్‌రెడ్డిలకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమలా స్కూల్ ప్రిన్సిపల్ పి.పుల్లయ్య, ఉపాధ్యాయులు గుండారెడ్డి నారాయణరెడ్డి, మాధవీలత, ఓ.రామాంజనేయులు, మండ్లా సాయిబాబు, పి.జీవానంద్ ,షేక్ ఖాసింబి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై వేధింపులు ఆపాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-పిసిపల్లి

అంగన్‌వాడీలపై వేధింపులు ఆపాలని సిఐటియు పిసిపల్లి మండల నాయకులు మహేష్, వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విలేకరినని ఓ వ్యక్తి ఫోన్ చేసి అంగన్‌వాడీలను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ మహిళలను ఏకవచనంతో పిలుస్తూ అర్జెంట్‌గా రావాలంటున్నారని, రికార్డులను పరిశీలించాలని, స్టోర్ రూమును, వంట సామాగ్రిని చూపించాలని ఒత్తిడి చేస్తున్నారని వెల్లడించారు. ఫోన్‌లో అనవసర విషయాలను మాట్లాడుతున్నారని తెలిపారు. ఈ విధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి రకరకాలుగా ప్రశ్నించడం వల్ల కార్యకర్తలు, ఆయాల సేవల నిర్వహణకు ఆటంకం కలుగుతోందన్నారు.



పొలంబడిలో రైతులకు వివరిస్తున్న ప్రభాకరరావు

రైతుల అభివృద్ధే పొలంబడి లక్ష్యం

ప్రజాశక్తి - జరుగుమల్లి.

రైతులను అన్నిరకాలుగా అభివృద్ధి చేయడమే పొలంబడి లక్ష్యమని ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు యం. ప్రభాకరరావు తెలిపారు. మండలంలోని తూమాడు గ్రామంలో శనగ పంటకు సంబంధించిన పొలంబడి గ్రామ సభ బుధవారం జరిగింది. పొలంబడిలోభాగంగా 30 మంది రైతులను ఎంపిక చేసి పొలంబడి ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు. రైతులకు వరి పంటలో మిత్ర, శత్రు పురుగుల ఉనికిని గమనిస్తూ, అవసరం మేర మాత్రమే పురుగు మందులు వాడాలని ప్రబాకరరావు తెలిపారు. విచక్షణారహితంగా పురుగు మందులు వాడరాదని దాని ద్వారా సాగు ఖర్చులు పెరిగి రైతులకు రాబడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి వ్యవసాయాధికారి డి.యుగంధరరెడ్డి, తూమాడు గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీదేవి గ్రామ రైతులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

అవగాహన కల్పించాలి : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సచివాలయాల్లో అందుతున్న వివిధ రకాల సేవల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు సూచించారు. 44వ డివిజన్ పరిధిలోని మారుతినగర్ సచివాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సచివాలయాల్లో అందిస్తున్న సేవలు కరెంటు బిల్లులు కట్టడం, లామినేషన్ సర్వీసు, ఆస్థిపన్ను, నీటి పన్ను కట్టడం, ఇతర సేవల మీద ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి రోజు 25మందికి తగ్గకుండా సచివాలయాల్లో సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది అంతా ఏకరూపు దుస్తులు ధరించాలని చెప్పారు. సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఈబీసి సర్వే, పిఎం జెఏవై సర్వే, ఎస్‌డిజి సర్వే వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. సర్వేలన్నీ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వసూలు చేస్తున్న యూజర్ చార్జీలు సకాలంలో వసూలు చేయాలని సూచించారు. కమిషనర్ వెంట 44వ డివిజన్ కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాలరెడ్డి ఉన్నారు.

అధికారులు ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

పట్టణంలో అధికారులు ప్రజా సమస్యలపై దష్టి పెట్టాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి అన్నారు. మూడవరోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాతూరులోని ఆంధ్ర బ్యాంకు బజార్, అమ్మవారి శాల వీధి, రథం రోడ్డు, నగర పంచాయతీ కార్యాలయం ప్రాంతాలలో పర్యటించి, ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షం పడితే మురుగు కాలువలు పొంగి వర్షపు నీరు రహదారిపైకి వచ్చి ఇబ్బందికరంగా ఉందని రథం రోడ్డు అమ్మవారి శాల వీధి వద్ద ప్రజలు ఆయనకు వివరించారు. డ్రైనేజీ కాలువలు మూసుకుపోవడంతో ఈ సమస్య తీవ్ర ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అదే విధంగా పట్టణంలో మంచినీటి సమస్య పరిష్కారానికి గతంలో వేసిన డీప్ బోర్లను మరమ్మత్తులు చేసి వాటిని పైపులైనులకు అనుసంధానం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈవిషయంపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ



గడపగడపకూలో మురుగుకాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలో మర్రిపూడి, కెకెమిట్ల ఎంపిపిలు వాకా వెంకట రెడ్డి, మోఓరబోయిన మురళికృష్ణ, మాజీ ఎంపిపి కోవెలకుంట్ల నరసింహారావు, మండల పట్టణ పార్టీ కన్వీనర్‌లు దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, ఎస్‌కె నూర్జాహాన్ బేగం, వైసిపి రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జి శ్రీను, శివాలయం ట్రస్టు బోర్డు నూతన చైర్మన్ యక్కలి శేషగిరిరావు, నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్, ఇఓఆర్‌డి కె రాజశేఖర్, ఆర్‌డబ్లుఎస్ ఏఇ శ్రీకాంత్, శానిటిరి ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, వివిధ వార్డుల నాయకులు భూమా రమేష్, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

వైఎస్ఆర్ బీమా ఇప్పించండి సారూ...!

ప్రజాశక్తి-పొదిలి

రోజువారీ కూలీ పనిచేసుకునే తన భర్త విద్యుత్ షాక్‌తో చనిపోయాడని, ఇంత వరకూ తనకు రావాల్సిన వైఎస్ఆర్ బీమా అందలేదని బాధత మహిళ ఎమ్మెల్యే కందురు నాగార్జునరెడ్డికి తెలియజేసింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన గానుగపెంట తిరుమలాచారి రోజువారీకూలీగా కార్పెంటరీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శివాలయం ఎదురుగా ఉన్న చిన్న దుకాణంలో పని చేసుకుంటుండగా 2020 సెప్టంబర్ 27న ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడు చనిపోయి మూడు సంవత్సరాలు అవుతున్నా నేటికి వైఎస్ఆర్ భీమానగదు రాలేదని ఆయన భార్య అరుణ ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఇద్దరు పిల్లలను ఉన్నత చదవులు చదివించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని ఆమె ఎమ్మెల్యేతో కన్నీరు



ఎమ్మెల్యేకు మొరపెట్టుకుంటున్న బాధిత మహిళ అరుణ

మున్నీరైంది. ఈ విషయంపై అధికారులను ఆరా తీయగా 2020 అక్టోబర్ నుండి ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి మాత్రమే పరిహారం చెల్లించినట్లు తెలిపారు. ఈవిషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే మృతుడి కుటుంబానికి హామీ ఇచ్చారు.



రైతులకు సూచనలు ఇస్తున్న ఎడిఎ బాలాజి నాయక్

ప్రతి రైతూ ఈ క్రాప్ రశీదు పొందాలి

ఎడిఎ బాలాజీ నాయక్

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ఖరీఫ్‌లో ఈక్రాఫ్ నమోదు చేయించుకున్న రైతు సంబంధిత రైతు భరోసా కేంద్రం నుండి తప్పక ఈక్రాఫ్ రశీదు పొందాలని గిద్దలూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్ రైతులకు తెలియజేశారు. రాచర్ల మండలంలోని సోమిదేవిపల్లి, సత్యవోలు, కాలువపల్లి రైతు భరోసా కేంద్రాలను బుధవారం సందర్శించి రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ ఇ-క్రాఫ్ చేయించుకున్న రైతులకు సామాజిక తనిఖీ నిర్వహించి తుది జాబితా ప్రకారం భౌతిక రసీదులను రైతులకు అందజేశారు. రైతు ఈ క్రాఫ్ నమోదులో తప్పులు ఉన్నచో గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల వ్యవసాయ అధికారి ఎస్ఎ.రఫీక్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో చైర్మన్ చిర్లంచెర్ల

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక 16వ వార్డులోని ముస్లిం శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఇందుకుగాను రూ. 5 లక్షలు ఖర్చవుతుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, 16వ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి, ఇతర వార్డుల కౌన్సిలర్లు శ్రీరాం సుంకయ్య, కొత్త వీరవెంకట క్రిష్ణ, వైసిపి పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ మహ్మద్ ఉస్మాన్ పాల్గొన్నారు.

శివాలయం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా 'యక్కలి '

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి దేవస్దానం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు, యక్కలి శేషగిరిరావును నియమించారు. ఈసందర్భంగా బుధవారం పొదిలిలో గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి ఆమేరకు ఆయనకు నియామకపత్రం అందించారు. ఈసందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు, వైసిపి నాయకులు కార్యకర్తలు యక్కలికి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో మరోసారి శివాలయం ట్రస్టుబోర్డు చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి శేషగిరి కృతజ్ఞతలు తెలిపారు.

చిల్ల చెట్లు తొలగించిన ఇండ్ల ఫౌండేషన్

ప్రజాశక్తి-తర్లుపాడు

మీర్జా పేట, గొల్లపల్లి గ్రామాలకు వెళ్లే రహదారులు చిల్లచెట్లతో మూసుకుపోవడంతో వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఆయా గ్రామస్తులు కొందరు స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయించడంతో మార్కాపురం పట్టణానికి చెందిన ఇండ్ల ఫౌండేషన్ చైర్పర్సన్ ఇండ్ల వెంకటరవికుమార్ రెడ్డి స్పందించి ఆయన ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిల్లచెట్లను జెసిబి సహకారంతో తొలగించారు. దీంతో ప్రయాణికులు, వాహనచోధకులు సంస్థ వారిని అభినందనలు తెలిపారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి - చీరాల

చీరాలలో పాఠశాల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకర్షించాయి. పేరాల ఆంధ్రరత్న పురపాలకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను మున్సిపల్ కమిషనర్ ఏసయ్య ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టి కొత్త కొత్త ఆవిష్కరణలను రూపొందించాలని కోరారు. రెండేళ్లుగా ఆన్‌లైన్ ద్వారానే వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రత్యక్షంగా ప్రదర్శనను నిర్వహించేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణం, ఆరోగ్యం, పరిశుభ్రత, గణితం, సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీలో ప్రగతి, ప్రస్తుత ఆవిష్కరణలతో చారిత్రక అభివద్ధి అనే అంశాలలో ప్రాజెక్టులు రూపొందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి. సాల్మన్ రాజు, సైన్స్ ఉపాధ్యాయులు కౌతరపు రాజేంద్రప్రసాద్, గాంధీ, శ్రీనివాస్, సమన్వయకర్త పవని భానుచంద్ర మూర్తి పాల్గొన్నారు. **ఇంకొల్లు రూరల్ :** మండల పరిధిలోని పూసపాడు ఎస్‌కెఎవిఎస్ హైస్కూలు, విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలో విద్యాశాఖ మరియు ఎస్‌సిఇఆర్‌టి వారి ఆదేశాల మేరకు పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు భవనం శివలీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని తరగతుల విద్యార్థులు తమ తమ స్థాయిలో సైన్స్ మోడల్స్, వర్కింగ్ మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిడపర్తి పేరి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే వినూత్నమైన ఆలోచనతో ఉపాధ్యాయుల సలహాలతో నూతన సాంకేతిక పరిజ్ఞానం తగ్గట్టుగా ప్రయోగాలు చేయాలన్నారు. అదేవిధంగా మండలపరిధిలోని పూసపాడు హైస్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు సుమారు 39 సైన్స్ మరియు గణితము మరియు సోషల్‌కు సంబంధించిన సైన్స్ పరికరాలను ఎగ్జిబిట్ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళంగి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, పి. సత్యనారాయణ, జి.వీరా రెడ్డి, కె.సాగర్, వివి.సుబ్బారావు పాల్గొన్నారు. **సంతమాగులూరు :** విద్యార్థులలో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించుటకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. సంతమాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్సు సంబరాలలో భాగంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ప్రసాద్, వెంకటేశ్వరరావు, సైన్సు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, డేవిడ్, లక్ష్మి, తిరుపతయ్య, కాలేషావళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కర్లపాలెం :** ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్త అని విద్యార్థుల్లో దాగున్న ప్రతిభ గుర్తించాలని యాజలి పాఠశాల ప్రధానో ఉపాధ్యాయురాలు జి. రమాదేవి తెలిపారు. కర్లపాలెం కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సైన్స్ ఉపాధ్యాయ బందం ప్రదర్శనలు సందర్శించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితులు పాల్గొన్నారు.



కర్లపాలెంలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : రావి

ప్రజాశక్తి- కారంచేడు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు వైసిపి పర్చూరు నియోజక వర్గ సయన్వకర్త రావి రామనాథం బాబు తెలిపారు. మండల కేంద్రమైన కారంచేడులో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామనాథం బాబు గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామనాథం బాబు మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే టిడిపి నాయకులు పస లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు వారి మాటలను పట్టించుకోవటం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నీరు కట్టు వాసు బాబు, జడ్‌పిటిసి యార్లగడ్డ రజిని, వైస్ ఎంపిపి సుబ్బారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేటపాలెం :** ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి యువ నాయకుడు కరణం వెంకటేష్‌బాబు తెలిపారు. వేటపాలెం-1,2 సచివాలయాల పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్‌బాబు గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నాడు. ఈ సందర్భంగా వెంకటేష్‌బాబు మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధి కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిడిఒ ఎంవిఎస్.శర్మ, ఎపిఎం బి.శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ హరి బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, నాయకులు అందే కష్ణ, జిడుగు మస్తాన్, షకిల్, షమీమ్, మాజీ సర్పంచి మున్నంగి అరుణ్ కుమార్ ,పధ్వీ చంద్ర మోహన్,ఖాదర్, మ్యాచెస్, అందే రాజేష్,అందే శ్రీను,చుండూరి మనోజ్, కరణం మురళి, ఖాజీ, పిట్టు హనుమంతరావు, మాజీ సర్పంచి కట్ట గంగయ్య ,చల్లా జనార్ధన్, చీరాల ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, వేటపాలెం ఆర్‌బికె చైర్మన్ పలపోలు శ్రీనివాసరావు, రామన్నపేట పంచాయతీ సర్పంచి కందేటి రమణమ్మ ,జంగిలి రాముడు, ఆవుల అశోక్, రొండా భరత్, మంతు, రాఘవ, మాజీ సర్పంచి బట్ట లీలా , మాజీ సర్పంచి లేళ్ల శ్రీధర్, అక్కల శ్రీనివాసరావు, బాంబే సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కారంచేడులో స్థానికులతో మాట్లాడుతున్న రామనాథం



వేటపాలెంలోస్థానికులతో మాట్లాడుతున్న వెంకటేష్

ధాన్యం కొనుగోలుకు చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి-తర్లుపాడు

రైతు భరోసా కేంద్రాల ద్వారా వరిధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు ఎడిఎ సిహెచ్. రమాదేవి తెలిపారు. మండల పరిధిలోని కలుజువ్వలపాడు, మేకలవారిపల్లి గ్రామాలలో ఎఒ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలుపై రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్-2022లో వరి పంట పండించిన రైతుల దగ్గర నుంచి సమీప రైతు భరోసా కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధర ప్రకారం సాధారణ రకం వడ్లకు 100 కేజీలు రూ.2,040. గ్రేడ్-ఏ రకం 100 కేజీలు రూ.2060 చెల్లించనున్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధరకు రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే ప్రభుత్వం నిర్ధేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం పాటించాలన్నారు. ఈ క్రాప్‌లో నమోదు చేసుకొని ఈకేవైసీ పూర్తి చేసుకున్న రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ ఆర్.చంద్రశేఖర్, విఎఎలు, రైతులు పాల్గొన్నారు. **పొదిలి :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఎఒ జైనులాబ్దీన్ తెలిపారు. మండల పరిధిలోని తలమళ్ల గ్రామంలో వరిధ్యానం రైతులకు కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ సాధారణ రకం వడ్లకు క్వింటా రూ. 2,040, గ్రేడ్-ఏ రకానికి రూ.2,060 ధర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 75 కేజీలకు సాధారణ రకానికి రూ.1530, గ్రేడ్-ఏ రకం రూ.1,545 చెల్లించనున్నట్లు తెలిపారు. తొలుత కాటూరివారి పాలెంలో రైతులు సాగు చేసిన పంటలను ఎఒ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార సలహా సంఘం నాయకులు కొండ్రగుంట సుబ్బారావు, రైతులు సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **దొనకొండ :** ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరకే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు ఎఒ లక్ష్మినారాయణ తెలిపారు. మండలంలోని చందవరం, రామాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలుపై రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి వజ్రగిరి రాణి సాల్మన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గుమ్మా వెంకటేశ్వర్లు, విఎఎలు పి.సురేంద్ర, కృష్ణారెడ్డి, విన్నిబాబు, రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

పుట్టపర్తి సత్యసాయి జయంతి సందర్భంగా మండల పరిధిలోని నక్కలపాలెంలో 101 మంది వృద్ధులకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరి కృష్ణమూర్తి, చిలుకూరి రంగారావు, మహాలక్ష్మి, ఉషారాణి, శివవాణి, రత్తమ్మ, సుబ్బారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు. **పర్చూరు :** పుట్టపర్తి సత్యసాయి 97వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని వంకాయలపాడు సత్యసాయి భజన మండలి వారి ఆధ్వర్యంలో నూతలపాడులో 25 మంది పేదలకు బుధవారం దుప్పట్లు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి మండలి కన్వీనర్ పివి. సీతారామమూర్తి, మహిళా కన్వీనర్ వి.జయపూర్ణకుమారి, మాజీ సర్పంచి బవనం ఈశ్వరమ్మ, యర్రం సీతారావమ్మ, భవనం వీరారెడ్డి, భవనం సామ్రాజ్యం పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న యూనియన్ సభ్యులు

తహశీల్దారుకు వినతి

కొల్లూరు : ప్రభుత్వం పాఠశాలల్లోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంలో మెనూ మార్పు చేశారని, దీంతో భోజనం వండిపెట్టే కార్మికులపై అదనపు భారం పడుతున్నట్లు మాధ్యాహ్న భోజనం కార్మికుల యునియన్ నాయకులు తెలిపారు. కొత్త మెనూ అమలు చేసేందుకు మధ్యాహ్న భోజనానికి ఇస్తున్న మెనూ ఛార్జీలు పెంచాలని కోరుతూ తహశీల్దారుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త మెనూ అమలు చేయాలంటే తమపై అధిక భారం పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యునియన్ నాయుకులు పొన్నగంటి శ్రీదేవి ,రోజా రాణి , శ్యామల పాల్గొన్నారు.



మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చీరాల : కార్తీక మాస అమావాస్య సందర్భంగా పేరాల శివాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చీరాల ప్రాంతం మరింత అభివద్ధి సాధించి అన్ని రంగాల్లో ముందు ఉండేందుకు శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మించిన ప్రాకారం మండపాన్ని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కరంచేటి రాజశేఖర్ శర్మ, నగేష్, రాము , మస్తాన్, అమర్నాథ్ శర్మ, చక్రవర్తి, సాయికష్ణ , సుబ్బయ్య, రవీంద్ర, విట్ట వెంకట్ , హర్ష వర్ధన్, ఆలయ పాలకమండలి చైర్మన్ గోలి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మురళీకష్ణ , బలగం శెట్టి అంకమ్మరావు, గంజి పార్వతి , ప్రాకార మండప నిర్మాణ దాతలు కొర్నిపాటి శ్రీనివాసరావు, విమల ,మేనేజర్ శివ నాగ దాసు, అన్నదాత మరియు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ తాడివలస దేవరాజు, గోలి రవి, గోలి స్వాతి , గోలి జగదీశ్ ,తోకల అనిల్, గుంటూరు ప్రభాకర్, యానాదయ్య, గోలి జ్ఞాన ప్రసాద్, గంజీ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డగింత

ప్రజాసంఘాల రాస్తారోకోతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం

ప్రజాశక్తి-కనిగిరి


అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని ప్రజాసంఘాలు అడ్డుకుంటున్న ఘటన మంగళవారం అర్ధరాత్రి కనిగిరి పట్టణంలోని సాయిబాబా థియేటర్ సమీపంలో చోటుచేసుకుంది. పట్టణంలోని సాయిబాబా థియేటర్ వద్ద అక్రమంగా 150 బస్తాల రేషన్ బియ్యంను తరలిస్తున్న ఆల్విన్ వాహనాన్ని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో వాహన డ్రైవర్ అక్కడి నుంచి ఉడాయించాడు. సమాచారాన్ని రెవెన్యూ సిబ్బందికి తెలియజేశారు. బుధవారం ఉదయం 10 గంటల వరకు కూడా రెవెన్యూ అధికారులు స్పందించకపోవటంతో సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి కేశవరావు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్యకర్తలు వాహనాన్ని అడ్డుకొన్న ప్రదేశంలోని 15వ నెంబర్ రేషన్ షాపు ఎదుట రాస్తారోకో చేపట్టారు. పోలీసులు వచ్చి.. రాస్తారోకో విరమించాలని కోరగా రెవెన్యూ అధికారులు వచ్చి రేషన్ షాపును తనిఖీ చేసి.. విచారణ చేపట్టే వరకు విరమించేది లేదని భీష్మించారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పొదిలి ఎన్ఫోర్స్మెంట్ డిటి ఎస్కె షాబీరా, ఎఫ్సిఐ డిటి షాజహాన్ రేషన్ షాపును తనిఖీ చేశారు. స్టాకులో ఎటవంటి తేడాలు లేవన్నారు. షాపు నుంచి రేషన్ బియ్యంను వాహనంలోకి లోడు చేస్తుండగా తాము అడ్డుకున్నామని అందుకు సంబంధించి తమ వద్ద వీడియో పుటేజి ఉందని ప్రజాసంఘాల నాయకులు విచారణాధికారులకు తెలియజేశారు. రేషన్ బియ్యం తరలింపునకు ఉపయోగించిన వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తరలిస్తామని, బియ్యాన్ని ఎఫ్సిఐ గోడౌన్కు పంపిస్తామని.. తదుపరి విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎన్ఫోర్స్మెంట్ డిటి షాబిరా తెలియజేశారు.

డిప్యూటీ కలెక్టర్లుగా

18 మంది తహశీల్దార్లకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న 18 మంది తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు చీఫ్ కమిషనర్ జి.సాయి ప్రసాద్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు పొందిన తహశీల్దార్లల్లో పల్లపోలు వెంకట కృష్ణారెడ్డి, మండాల వెంకట శివరామిరెడ్డి, మాతంగి రాజా రమేష్ ప్రేమ్ కుమార్, మర్రిపూడి శ్రీనివాసరావు, ఇడవలపాటి పద్మావతి ఇడవలపాటి, ఎంజె నరసింహం, వి.అశోక్ వర్ధన్, కావేటి వెంకటేశ్వర్లు, వాకా శ్రీనివాసులు రెడ్డి, మారం రామకృష్ణ, తలమంచి వెంకట సునీల్, రావ్రోలు అరుణ, బచ్చుల వెంకట రమణారావు, గడ్డిపడి అనీల్ కుమార్, చిలుకోటి లక్ష్మికుమారి, తాడిగిరి ప్రశాంతి, బి.దిలీప్ కుమార్, పి.మరియమ్మ ఉన్నారు.



ముత్తుముల అశోక్‌రెడ్డితో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

టిడిపికి కంచుకోటగా గిద్దలూరును మార్చాలి

అశోక్‌రెడ్డి పనితీరుపై పార్టీ అధినేత బాబు కితాబు

ప్రజాశక్తి-గిద్దలూరు

2024 ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో గెలుపొందాలని గిద్ద లూరు ఇన్ఛార్జి ముత్తుముల అశోక్రెడ్డికి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బుధవారం మంగళగిరిలోనే జాతీయ పార్టీ కార్యాలయంలో చంద్రబాబునాయుడు గిద్దలూరు నియోజకవర్గ ఇన్ఛార్జి ముత్తుముల అశోక్రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అధినేత చంద్రబాబు గిద్దలూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు తదితర అంశాలపై చర్చించారు. ఇప్పటికే గిద్దలూరు నియోజకవర్గంలో టిడిపిపై ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. ప్రత్యర్థి తీరుపై నియోజకవర్గ ప్రజలంతా అసంతప్తిగా ఉన్నారని తెలుస్తోందన్నారు. ఈ క్రమంలో టిడిపి ఇంకా బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు పార్టీ కార్యక్రమాలను గిద్దలూరు నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించారన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో కూడా పని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను విస్తతంగా ప్రజల్లో తీసుకెళ్ళి, ప్రజల్లో మనోధైర్యం నింపాలన్నారు. నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సమస్యలపై పోరాడాలన్నారు. రానున్న ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం టిడిపికి కంచుకోటగా మార్చాలని చంద్రబాబు నాయుడు ముత్తుములకు సూచించారు.

వ్యకాసం రాష్ట్ర మహాసభలకు తరలిరండి

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలు డిసెంబర్ 8, 9, 10 తేదీల్లో ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెంలో జరగనున్నాయని, ఈ మహాసభలకు తరలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు కోరారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రెక్కల కష్టంపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు భూమి, ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక న్యాయం లభించాలనే లక్ష్యంతో 1934లో



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాలా అంజయ్య

అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడులో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారన్నారు. అక్కడ ప్రారంభమైన ఈ సంఘం నేడు దేశవ్యాప్తంగా 80 లక్షల సభ్యత్వంతో కష్టజీవుల హక్కుల కోసం, చట్టాల సాధన కోసం సమరశీలంగా పోరాడుతోందని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా పేదలు కొన్ని చట్టాలు, కొన్ని హక్కులు, సంక్షేమ పథకాలు సాధించుకున్నారని వివరించారు. దున్నేవానికే భూమి దక్కాలనే లక్ష్యంతో సాగిన పోరాటంతో బంజరు భూములు, అనాదీన భూములు, ప్రభుత్వ పోరంబోకు భూములు వేలాది ఎకరాలను ప్రభుత్వాలు పేదలకు పంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని భూ పంపిణీ ఒక కార్యక్రమంగా ప్రభుత్వాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఈ మహాసభల సందర్భంగా 8వ తేదీన జంగారెడ్డిగూడెంలో గొప్ప బహిరంగసభ జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బందాకారత్, వ్యవసాయ అఖిలభారత అధ్యక్ష కార్యదర్శులు ఏ విజయ రాఘవన్, బి వెంకట్ పాల్గొంటారని, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షులుగా జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం



జంకె వెంకటరెడ్డి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా జంకె వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఈయన ఇప్పటివరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. అలాగే 1994లో ఇండిపెండెంట్గా, 2014 ఎన్ని కల్లో వైయస్సార్ సిపి తరుపున మార్కాపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జిల్లాలో సీనియర్ రాజకీయ నాయకుల్లో ఈయన ఒకరు కావడం విశేషం.

మహిళల చున్నీలు తీయించటం దారుణం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నరసాపురంలో పాల్గొన్న కార్యక్రమంలో మహిళల చున్నీలను తీయించటం దారుణమని, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్లు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మజ మాట్లాడారు. సిఎం సభ వద్ద మహిళల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. కార్యక్రమంలో కుసుమకుమారి, వెంకటరత్నం పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

పేదలకు పక్కా గృహాలు నిర్మించాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

మండలంలోని పెద్ద నాగులవరంలో పేదలందరికీ జగనన్న కాలనీ ఏర్పాటు చేసి పక్కా గృహాలు నిర్మించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య డిమాండ్ చేశారు. బుధవారం పెద్ద నాగులవరం గ్రామంలోని సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విఆర్‌ఒకు అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు రేపని తిరుపతయ్య, ఒ.అడివయ్య పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలపై

సమరశీల ఉద్యమాలు

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి
- ఉత్సాహంగా జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సామాజిక రుగ్మతలపై సమరశీల ఉద్యమాన్ని నిర్మించాలని కెవివిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా 5వ మహాసభలు స్థానిక ఎల్‌బిజి భవనంలో బుధవారం జరిగాయి. తొలుత కెవిపిఎస్ పతాకాన్ని ప్రకాశం జిల్లా వ్యవస్థాపకులు జాలా అంజయ్య ఆవిష్కరించారు. మహాసభకు అధ్యక్ష వర్గంగా జిల్లా అధ్యక్షులు అట్లూరి రాఘవులు, జవ్వాజీ రాజు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా అండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సామాజిక రుగ్మతలపై సమరశీల ఉద్యమాన్ని నిర్మిద్దామన్నారు. ఏ జిల్లాలో దళితులపై దౌర్జన్యం జరిగినా, కెవిపిఎస్‌గా వారికి అండగా నిలబడడంలో ముందుంటున్నామన్నారు. సామాజిక ఉద్యమంలోకి అనేక రకాల శక్తులు వచ్చి కలుస్తున్నప్పటికి నేటికీ దళితులపై దాడులు ఆగడం లేదని, అంటరానితనం పోవడం లేదని పేర్కొన్నారు. పెరుగుతున్న సమస్యలకు అనుగుణంగా సంఘాన్ని మరింత పటిష్టంగా నిర్మించి, సామాజిక సమస్యలపై సమరశీల ఉద్యమాలను నిర్వహిద్దామన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వున్నా దళిత, గిరిజనులపై దాడులు ఆగటం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మతోన్మాద శక్తులు దేశంలో మనువాదపాలన కొనసాగిస్తున్నాయన్నారు. మహాసభలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ సంఘీభావం తెలిపారు. మహాసభలో సంఘం జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు వి.మోజేష్ టి.రామారావు, అత్తంటి శ్రీనివాసరావు, జె.రాజు, జిల్లా కమిటీ సభ్యులు కాలే మల్లి కార్జునరావు, జె.సంజీవ్‌రావు పాల్గొన్నారు.



పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

పోలీసు అధికారులకు అభినందన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కార్తీక మాసం సందర్భంగా సూర్యలంక, వాడరేవు, రామాపురం, నిజాంపట్నం మరియు ఇతర తీరప్రాంతాలలో పుణ్యస్నానాలను ఆచరించడానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చినన్పటికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని, మెరైన్ పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. బాపట్ల జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం బుధవారం ఎస్‌పి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ కొన్ని ప్రదేశాలలో సముద్రంలో గల్లంతు అవ్వబోతున్న వారిని ప్రాణాలకు తెగించి పోలీస్ సిబ్బంది కాపాడారన్నారు. మహిళల పట్ల ఏదైనా నేరం జరిగిందని స్టేషన్‌కి ఫిర్యాదు వస్తే తక్షణం స్పందించి ఆ ఫిర్యాదు పై చర్యలు తీసుకోవాలని, ఆ నేరం పోలీస్‌స్టేషన్ పరిధిలో లేకపోయినా '0' ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత పోలీస్‌స్టేషన్‌కి సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, మైనర్ల పట్ల జరిగే నేరాల విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలకు ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా 20 మంది పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి.. ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిసిఆర్బి డిఎస్పి జి.లక్ష్మయ్య, బాపట్ల ఎస్.డి.పి.ఓ ఎ.శ్రీనివాసరావు, చీరాల ఎస్.డి.పి.ఓ పి.శ్రీకాంత్, రేపల్లె ఎస్.డి.పి.ఓ టి.మురళీకష్ణ, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎం.మురళీకష్ణ పాల్గొన్నారు.